ప్రకాశం జిల్లా తేది:07.03.2024

మహా శివరాత్రి పర్వదినం దృష్ట్యా పటిష్ట భద్రత ఏర్పాట్లు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు

భక్తులకు, ప్రజలకు భద్రత మరియు ట్రాఫిక్ సమస్యలు కలగకుండా తగినంత సిబ్బందితో బందోబస్తు

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పండగ కార్యక్రమాలు ప్రశాంతగా జరిగేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి: జిల్లా ఎస్పీ గారు

అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఏమైనా ఉంటే భక్తులు వెంటనే స్థానిక పోలీసులకు లేదా 112/100 ద్వారా తెలియపరచాలి

తేది:08.03.2024న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ దేవాలయాలు, శైవక్షేత్రాలు వద్ద నిర్వహించే తిరునాళ్ళు, రథోత్సవాలు, ఘాట్లు మరియు తీర ప్రాంతాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ గారు తెలియచేసారు.

ప్రముఖ శివాలయాలకు దర్శనానికి, తిరునాళ్ళకు అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎటువంటి భద్రత మరియు ట్రాఫిక్ సమస్యలు కలగకుండా తగినంత సిబ్బందితో బందోబస్తు నిర్వహించాలని, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునే వీలుగా ఆలయ ప్రవేశ మార్గాలు, క్యూ లైన్లు, ఎంట్రీ/ఎగ్జిట్ గేట్ల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, క్యూ లైన్లు, ప్రభల ఊరేగింపు వద్ద తొక్కిసలాట జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాహనాల పార్కింగ్ కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.

శివాలయాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసుకోవాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు ఫ్లెక్సీలు సైన్ బోర్డులు, ఎంట్రీ-ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని, దేవాదాయ, రెవిన్యూ అధికారుల మరియు ఇతర శాఖల సమన్వయం, సహాయ సహకారాలతో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా పండగ కార్యక్రమాలు ప్రశాంత వాతావరంలో జరిగేలా చూడాలని సూచించారు.

పండుగ రోజున ప్రజలు ఏదైనా అనుకోని సంఘటనల గురించి సమాచారం తెలిపేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. దొంగతనలు జరగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా, బందోబస్త్ విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పోలీసుశాఖకు సందర్శకులు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఏమైనా ఉంటే స్థానిక పోలీసు వారికి గాని లేదా 112/100 నంబర్లకు గాని తెలియపరచాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలను కోరారు.




TEXTILES
&
ADYMADES
CENTURY MATTRESSES
COMFORT STORE
peps


CMR


MRF